ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.06.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1.ఈ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు కోసం విస్తృత ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు.

2.తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

3.గత ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని బీజేపీ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు.

4.రాగల ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

CEO

-రాష్ట్రంలో లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 34 చోట్ల కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు జరుగుతుందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఈరోజు హైదరాబాద్‌లో మీడియాకు తెలిపారు. సుమారు 10 వేల మంది కౌంటింగ్ సిబ్బంది సేవలను తీసుకోగా, 12 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించారు. సెక్షన్ 144 అమలులో ఉంటుందని, అన్ని కౌంటింగ్ ప్రదేశాలలో మూడంచెల భద్రతను

మోహరిస్తారని పేర్కొన్నారు. ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపునకు మొత్తం 276 టేబుళ్లను వినియోగిస్తామన్నారు.
--( MSL)

(Sound Byte- Vikas Raj)

Polling

- తుది దశ లోక్ సభ ఎన్నికల  పోలింగ్  కొద్దిసేపటి క్రితం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ గడువు ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించారు. 7 రాష్ట్రాలు,1 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ నియోజకవర్గాలతో పాటు, ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. దీంతో దేశ వ్యాప్తంగా ఏడు విడతల పోలింగ్ ఘట్టం ముగిసింది. ఈ నెల 4 తేదీన ఓట్ల లెక్కింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.
--( desk)

TG FORMATION DAY

తెలంగాణా రాష్ట్ర  ఆవిర్భావ దశాబ్ది  వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం  అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం ప్రధాన  కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తతో కలిసి  సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న  ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకల కోసం సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బంది భద్రత కోసం మోహరించారు. రేపు  ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  గన్-

పార్క్ వద్ద అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించడంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు. సాయంత్రం ట్యాంక్ బండ్ పై ... బాణ సంచా ...... లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్ళ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధానవేదికపై శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు. 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్

--DESK

Governor message

-తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయి వేడుకలను జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ రాధా కృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ పౌరుల హృదయాలను అపారమైన ఆనందం, గర్వంతో నింపుతుందని శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి అచంచలమైన అంకితభావానికి సవినయంగా నివాళులర్పిస్తున్నానని తెలిపారు.

-- (PN)

Governor

**-గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో** రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ

వేడుకలకు ఆయన్ను ఆహ్వానించారు. ఈ వేడుకలను రేపు ఉదయం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. రేపు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి.

--(PN)

Bandi sanjay

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ కోరాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రంలో సీబీఐని నిషేధిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని గుర్తూ చేస్తూ ఆ జీవోను రద్దు చేయాలని కోరారు. చంద్రశేఖర్ రావు, తారక రామారావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారని సంజయ్  ఆరోపించారు. వారికి నోటీసులు ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోందని బండి సంజయ్ చెప్పారు.

--(PN)

**KTR Tweet on Power Cuts**

-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరెంటు కోతలు నిత్య కృత్యమయ్యాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ఆరోపించారు. విద్యుత్ రంగంలో బీఆర్ఎస్ సృష్టించిన మౌలిక సదుపాయాలను కూడా వాడుకోలేని అసమర్థ స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు.  రాష్ట్రంలో విద్యుత్ కోతలపై ఎక్స్ వేదికలో  రామారావు ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరా చేయడంతో  హైదరాబాద్ నగరం అభివృద్ధిలో

దూసుకుపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. తరుచూ విద్యుత్ కోతలతో అటు ప్రజలకు, ఇటు పరిశ్రమలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ( Desk)

PM modi

-కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ లో ప్రధాని మోదీ ధ్యానం ముగిసింది. అనంతరం ధ్యాన మందిరం నుంచి బయటకొచ్చి తిరువళ్లువర్ విగ్రహానికి పూలమాల వేశారు. గురువారం సాయంత్రం నుంచి ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయన దీక్షలో కూర్చున్నారు. ధ్యానంలో భాగంగా ద్రవ పదార్థాలను మాత్రమే ప్రధాని స్వీకరించారు.

-- (Desk)

Ponnam Prabhakar

-తెలంగాణ ఆవిర్భావ వేడుకలు రాజకీయ విమర్శలకు వేదిక కాకూడదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అన్ని పార్టీలు ఈ వేడుకలు చేసుకోవాలని కోరారు. పరేడ్ గ్రౌండ్స్ లో వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ దివంగత నాయకురాలు సుష్మా స్వరాజ్ పాత్ర మర్చిపోలేమన్నారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును కూడా ఆహ్వానించామన్నారు.

--(PN)

BJP Maheshwar reddy

-రాష్ట్ర చిహ్నంలో అమరవీరుల స్థూపాన్ని పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ శాసనసభా పక్షా నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండాల్సిందేనని సూచించారు. హైదరాబాద్ లో ఈ రోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని  అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు బీజేపీ నేతలను పిలిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

--( desk)

Singareni award

-సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు- ను అందజేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ తరఫున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.

--( PN)

Weather report

రాష్ట్రంలోని అక్కడక్కడ వర్షాలు కురుస్తుండగా, మరి కొన్ని చోట్ల విపరీతమైన ఎండలు మండిపోతున్నాయి. ఈ నెల 6వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో అలర్డు జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది.

--(PN)

TGPSC

-గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రమంలోనే హాల్ టికెట్లను అధికారిక వెబ్సైట్ tspsc.gov.in లో అందుబాటులోకి తీసుకువచ్చింది. అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించింది. ఈ నెల 9న ప్రిలిమ్స్ పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగనున్నది. గ్రూప్-1 ప్రిలిమ్స్ కోసం దాదాపు 4 లక్షల 3 వేల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

--(PN)

Nalgonda

నల్లగొండ జిల్లా దామరచర్లలోని థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు లో లాట్, నిర్మాణ సామగ్రి చోరీకి పాల్పడుతున్న 11మంది దొంగల ముఠాను వాడపల్లి పోలీసులు అరెస్టు చేశారు.

--(PTC)

-Counting will be held Assembly segments wise and separate tables have been arranged at each place for postal ballots and EVMs. He said over 2 lakh 17 thousand postal ballots and digitally transmitted votes have been received so far and they will be received till 8Am on the counting day. He informed that the counting process will take place in 18-24 rounds with Choppadandi, Yakutpura and Deverakonda having maximum 24 rounds while Armoor, Bhadrachalam and Aswarapet minimum 13 rounds. The CEO exuded confidence that the counting will be done by 4PM and formalities will take place 2-3 hours more on the day. Over 2400 micro-observers have been appointed for counting in te state.

Meanwhile, Mahabubnagar local bodies MLC counting will take place tomorrow and Nalgonda graduates' constituency will take place on 5th of this month. -----MSL